నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 26 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 26, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES




**హ్యాపీ క్రిస్మస్** కల్వరి టెంపుల్‌లో సోమవారం ఏసు జన్మవృత్తాంతాన్ని తెలిపే నాటికను ప్రదర్శిస్తున్న కళాకారులు

సెంటర్ స్ప్రెడ్‌లో..



# 150 వార్డులలో ప్రజాపాలన

## ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు

### ప్రతి సర్కిల్‌కు ప్రత్యేక అధికారులు

### మహాలక్ష్మి, రూ.500లకే సిలిండర్ పథకాలపై దరఖాస్తుల స్వీకరణ

సిటీబ్యూరో, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ ) : ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహించేందుకు జీహెచ్‌ఎంసీ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు 150 వార్డులలో ప్రజా పాలనను ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు 30 సర్కిళ్లలో ప్రత్యేక ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించారు. మహాలక్ష్మి, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలకు సంబంధించి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రతి వార్డులోనూ నాలుగు ప్రధాన కూడళ్లలో లోకేషన్లను గుర్తించి, నాలుగు టీంలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజాపాలన సమయం రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు షిఫ్టుల వారీగా దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తులు స్వీకరించిన వెంటనే సంబంధిత దరఖాస్తుదారుడికి రసీదులను ఇవ్వనున్నారు. దరఖాస్తుల స్వీకరణ సమయంలో మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో నిర్వహించేలా ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించారు.

## నేడు మంత్రి పొన్నం సమీక్ష

సిటీబ్యూరో, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): ప్రజాపాలన అమలు విధి విధానాలపై జిల్లా యంత్రాంగంతో మంగళవారం హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షాసమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ జోనల్ కమిషనర్లు, జాయింట్ కమిషనర్లతో ప్రజాపాలన అమలుపై సమీక్షించారు. 150 వార్డులలో నాలుగు ప్రత్యేక టీంలను నియమించగా.. ఒక్కో టీంలో 8 మంది పని చేస్తారని కమిషనర్ వివరించారు.

## ప్రత్యేక అధికారులు వీరే

| సర్కిల్ | ప్రత్యేకాధికారి |
|---|---|
| కాప్రా | కె.శివకుమార్ నాయుడు |
| ఉప్పల్ | ఎన్.లక్ష్మి |
| హయత్‌నగర్ | మహేశ్ కులకర్ణి |
| ఎల్బీనగర్ | కె.సురేష్‌కుమార్ |
| సరూర్‌నగర్ | సి.చంద్రకాంత్‌రెడ్డి |
| మలక్‌పేట | వి.కృష్ణ |
| సంతోష్‌నగర్ | అబ్దుల్ వకీల్ |
| చాంద్రాయణగుట్ట | అలివేలు మంగతాయారు |
| చార్మినార్ | మహబూబ్ బాషా |
| ఫలక్‌నుమా | పద్మజ |
| రాజేంద్రనగర్ | బి.సంధ్య |
| మెహిదీపట్నం | కోట శ్రీవత్స |
| కార్వాన్ | మహ్మద్ జియావుద్దీన్ |
| గోషామహల్ | బి.గీతా రాధిక |
| ముషీరాబాద్ | ఎస్.వెంకట్‌రెడ్డి |
| అంబర్‌పేట్ | డి.జయరాజ్ కెన్నెడి |
| ఖైరతాబాద్ | దేవానంద్ |
| జూబ్లీహిల్స్ | ఎల్. కిషన్ |
| యూసుఫ్‌గూడ | శైలజ |
| శేరిలింగంపల్లి | ఎన్.వాణిశ్రీ |
| చందానగర్ | వై.శ్రీనివాస్ రెడ్డి |
| ఆర్‌సీపురం/పటాన్‌చెరు | ఎన్ యాదగిరి రావు |
| మూసాపేట | రాజేంద్రప్రసాద్ నాయక్ |
| కూకట్‌పల్లి | జె.శంకరయ్య |
| కుత్బుల్లాపూర్ | డాక్టర్ రాంబాబు |
| గాజుల రామారం | శ్రీనివాస్ |
| అల్వాల్ | పి.వెంకటేశ్వర్ రెడ్డి |
| మల్కాజ్‌గిరి | ఆర్ ఉపేందర్ |
| సికింద్రాబాద్ | వి.లక్ష్మీనారాయణ |
| బేగంపేట | బి.ప్రదీప్‌కుమార్ |



## వందేండ్ల వసంతం

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ శతాబ్ది ఉత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. సోమవారం నిర్వహించిన కార్నివాల్‌లో స్టేజీ షో, వింటేజ్ కార్ షో, యూత్ పార్లమెంట్, బుక్ రీడింగ్ కార్యక్రమాలు సందర్శకులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి.

- సిటీబ్యూరో, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ)

ఉత్సాహంగా.. ఉల్లాసంగా హెచ్‌పీఎస్ కార్నివాల్

మంత్రముగ్ధులను చేసిన వింటేజ్ కార్ షో

ఫొటోలు, సెల్ఫీలతో సందర్శకుల సందడి

సెంటర్ స్ప్రెడ్‌లో..

## అనుమతి రాకముందే టికెట్ల విక్రయం

సన్‌బర్న్ ఈవెంట్ ఆర్గనైజర్‌పై కేసు నమోదు

న్యూఇయర్ వేడుకలపై అవగాహన కల్పించాం

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

మాదాపూర్ అదనపు డీసీపీ నర్సింహారెడ్డి

2

## క్రికెట్ మ్యాచ్ టికెట్లు ఇస్తానని టోకరా

నిందితుడి అరెస్టు

2



## డబుల్ ఇండ్లకు ఇంటర్‌నెట్

సిటీబ్యూరో, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల ప్రాజెక్టుకు జీహెచ్‌ఎంసీ సకల సదుపాయాలను కల్పిస్తున్నది. ఉన్న చోటనే 27 ప్రాంతాల్లో 5,363 మందికి, 39 లొకేషన్లలో 63,478 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను అందజేసిన సంగతి తెలిసిందే. లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకంలో భాగంగా 66 లోకేషన్లలో మొత్తం 68,841 మందికి పట్టాలు అందజేశారు. ఈ ప్రాజెక్టులో కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన జరిగింది. ఇందులో భాగంగానే తాజాగా డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రాజెక్టుకు ఇంటర్‌నెట్, కేబుల్ టీవీ నెట్‌వర్క్, ఇతర సదుపాయాలను కల్పించాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. ఈ మేరకు ఆసక్తి గల ఏజెన్సీలు ప్రతిపాదనలు సమర్పించాలని టెండర్ నోటిఫికేషన్ జారీ చేశారు. వచ్చే నెల 6వ తేదీన ప్రీ బిడ్ మీటింగ్, 25వ తేదీన ఫైనాన్స్ బిడ్లు ఓపెన్ చేసి అర్హులైన ఏజెన్సీకి పనులను అప్పగించనున్నారు.